# జగమెల్లను సుధాదృష్టిచే...

సుధాకరమూర్తి, తన చిన్నతనంలో చాలా కష్టాలను భవించాడు. అంచలంచెలుగా పైకి వచ్చిన వ్యక్తి. అతని మనస్సు ఓ సుధాభాండం. అది బద్దలు కొట్టలేని భాండం. ఏ వ్యక్తినీ అపోహతో చూడడు. ఎవరేం చెప్పినా నమ్మేస్తాడు. నమ్మడం అతని నైజమే తప్ప, తెలివితక్కువ తనం మాత్రం కాదు.

తను, చిన్నప్పుడు చదువుకునే రోజుల్లో, తోటి వారెవరైనా, వీధిలో పడుకున్న కుక్కని చిలిపిగా తన్నితే, ''తప్పురా! దాని మానాన్ని అదిపడుకుంటే దాన్ని బాధపెట్టడమెందుకు! అది మనకేం హాని చేసింది! దాంది కూడా మనలాంటి ప్రాణమే!'' అని మందలించేవాడు.

అతని భార్యపేరు సుధ. పెళ్ళైన తర్వాత, తన పేరు సుధామూర్తి అని మార్చుకుంది ఆమె పేరుకి మాత్రమే సుధామూర్తి! సుధామయ మూర్తి మాత్రం కాదు. తన భర్త అందర్నీ గుడ్డిగా నమ్మేసి, సహాయం చేస్తాడని బాధపడుతుంది. తన భర్త మనస్సుకి రాణియే కాని, ఆ మనస్సులోని అమృతాన్ని ఆస్వాదించలేదు.

సుధాకర్ హైదరాబాద్‌లో ఓ పెద్ద ఆఫీసర్. ఎంత సంపాదించినా ఈ దానధర్మాలవలన ఓ సొంత ఇల్లు సంపాదించలేకపోయాడని బాధపడుతుంది శ్రీమతి సుధ. ఓ సొంత ఇల్లు ఎలాగైనా కట్టించమని నిత్యం అతని చెవిని ఇల్లు కట్టుకుని పోరుతూంటుంది. ఈ పోరు భరించలేని సుధాకర్ వనస్థలిపురంలో ఓ స్థలం కొనడానికి నిశ్చయించాడు.

ఓ ఆదివారం పొద్దున్నే, ఆ స్థల విక్రయదారుడు సుధాకర్ ఇంటికి వచ్చి, ''మీరేమనుకోకపోతే, నాదొక చిన్న విన్నపం! మీకు నా స్థలం, మొదట్లో గజం మూడు వందలకి ఇవ్వడానికి మాటిచ్చాను. ఈ వచ్చిన డబ్బుతో, మా పెద్దమ్మాయి పెళ్ళి చెయ్యాలి. మొగపెళ్ళి వారు తమ ముచ్చట్ల గురించి, నా పెళ్ళి ఖర్చు పెంచేస్తున్నారు. తమరు గజానికి నాలుగువందల చొప్పున ఇస్తే, నేను ఈ పెళ్ళి చేసి కృతార్థుడనవుతాను. నా మాట తప్పుతున్నందుకు నాకు బాధగానే వుంది కాని, నేను అన్యథా ఏం చెయ్యలేని పరిస్థితి. మీరు నన్ను, నా ఇబ్బందినీ సహృదయంతో అర్థంచేసుకోవాలి'' అన్నాడు.

''నేను జీవితమనే పుస్తకాన్ని చదివిన వాడ్ని! మీరింతగా చెప్పఖ్ఖర్లేదు! మీరడిగిన ధర ఇస్తాను!'' అన్నాడు సుధాకర్.

''మీ గురించి విన్నాను. ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాను! మీరు సుధామయులు! నేను ధన్యుడ్ని''

అతను సెలవు తీసుకుని, వెళ్ళిపోయిన తర్వాత, ఈ విషయం సుధకి చెప్పాడు.

''ఈరోజుల్లో, అందరూ మాయమాటలు చెప్పి, తమ పబ్బం గడుపుకుంటారు. ముందొక మాట! తర్వాత ఒక మాట! వ్యవహారమనేది ఖచ్చితంగా వుండాలి! అయినా, మీ డబ్బు మీ ఇష్ట''మంది సుధ.

''ప్రతీదానికీ చికాకు పడకు. అవతల మొగపెళ్ళివారేమైనా బాధపెడుతున్నారేమో! అతనికి వున్నది ఈ స్థల మొకటేనట! వున్నది కాస్తా అమ్మేసి పెళ్ళి చేసేవాడు, ఇక సొంత ఇల్లెలాగూ కట్టుకోలేడు, పాపం! ఏదైనా ఆస్తి తెగ నమ్మేస్తున్నప్పుడు దాని ద్వారా ఎంతెక్కువ వస్తే, అంత రాబడదామనుకోవడంలో ఏం తప్పులేదు కదా! మన మైనా అలాగే చేసేవాళ్ళం! మనం కూడా కష్టపడి, మన పిల్ల పెళ్ళి చేశాం కదా! మనం పడిన కష్టం మరచిపోకూడదు! అతను చెప్పిన ధరకే ఆ స్థలం కొనడంవలన, ఓ ఆడపిల్ల పెళ్ళికి సహాయం చేసినట్లవుతుంది!

ఇంతలో సుధ అన్నయ్యా వచ్చి, ''ఏమిటి! ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూన్నట్లున్నారు!'' అన్నాడు.

''ఏముందిరా! ఎప్పుడూ వున్న బాగోతమే! మీ బావగారు దయామయులు, సుధామయులు''

భమిడిపాటి సోమయాజి

''ఏంలేదయ్యా! ఆ వనస్థలిపురం దగ్గరున్న స్థలం గురించి. గజానికి ఇంకొక వందరూపాయలు పెంచ మన్నాడతను. ఒప్పుకున్నాని మీ చెల్లెలికి కోపం!''

ఓసారి అనుకుంటే తన బావగారు, ఎలాగయినా ఎదుటివాళ్ళకి సాహాయపడడం తథ్యమని తెలుసు! అందుకే ''కానివ్వండి బావగారూ! మీ చేతికి ఎముక లేదు!'' అన్నాడు , సుధ అన్నయ్య.

''మా అన్నయ్య కూడా చెపుతున్నాడు కదా! మీ ఇష్టప్రకారమే కానిచ్చెయ్యండి!'' మొత్తం మీద, సుధాకర్ కోరికే నెరవేరింది.

❖ ❖ ❖

ఓరోజు ఆఫీసునుంచి వచ్చిన సుధాకర్, తన భార్య దీనంగా వున్నట్లు చూసి,''ఏమైంది! అలా వున్నావ్!'' అన్నాడు.

''నిన్న, మన సుపుత్రుడు, ఎవరో అమ్మాయిని తీసుకుని సినిమాకి వెళ్ళాడట''

''ఓస్! దీనికేనా, అంత విచారిస్తున్నావ్! డాక్టర్ కోర్సు చదివేవాళ్ళు చాలా సోషల్‌గా వుంటారు. ఆ అమ్మాయి వాడి క్లాస్‌మేటేమో! ఇంకా కొంతమంది క్లాస్‌మేట్స్ కూడా వెళ్ళుంటారు. ఇంత చిన్న విషయాన్ని పెద్దది చెయ్యకు. ఈ వియం గురించి వాడ్ని ఏమనకు''

''సర్లెండి! మీకు లేని బాధ నాకెందుకు'' అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది.

తర్వాత కొంత కాలానికి సుధాకర్ కొడుకు, తన క్లాస్‌లో ఓ అమ్మాయిని ప్రేమించానని, కొంచెం సంకోచిస్తూ, తండ్రితో చెప్పాడు.

''బాగా చదువుకో! నీ చదువు పూర్తయిన తర్వాత చూద్దాం! మీ అమ్మకి నే చెపుతాన్లే!''

''థ్యాంక్స్ డ్యాడీ!'' అన్నాడు. ఇతనికి తన తండ్రి ఏ విషయాన్నైనా సహృదయంతో అర్థం చేసుకోగలడని

## మామూలు

ఈ 'మామూలు' ఎవడు కనిపెట్టాడోగాని
మహాభయంగా వుంది
అడుగడుక్కి మామూలే
పండుగ మామూలు, పలకరిస్తే మామూలు
రకరకాల చందాలు పార్టీ చందాలు
చెవులు పిండి మరీ గుంజుతారు!
పనిమనిషికివ్వకపోతే
ఏ పని సవ్యంగా చేయదు
పాకీదాని చెయ్యి తడపకపోతే
దుమ్మెత్తి పోస్తుంది
కాలువతీసేవాడిని కాదన్నావా
చెత్త చెదారం నీ గుమ్మంలో పోస్తాడు
వటుడింతై అన్నట్లు మామూలు కాస్త మహమ్మా రయింది
విశ్వరూపం దాల్చి వివిధ రూపాల్లో
బెంబేలెత్తిస్తుంది!
అడగనివాడిది పాపమని
ఎందెందు చూసినా మామూలు ప్రత్యక్షం
ఏ కార్యాలయంలో పని జరగాలన్నా
చేయిచాపడం మామూలే
'ఆమ్యామ్యా' సమర్పిస్తేనే ఫైలు కదుల్తుంది!
'తాంబూలం' ఇచ్చుకుంటేనే
కార్యం సానుకూలమవుతుంది
ఓటు వేయడం మనకి మామూలు
వాగ్దానాలు గాలికొదిలేయడం నేతలకి మామూలు
ఆశలు కల్పించడం అవకాశవాదులకి మామూలు
మోసపోవడం ప్రజలకి మామూలు!
ఏరు దాటాక కృతఘ్నత చూపడం
మరికొందరికి మామూలు
అవసరానికి అప్పుకోసం కాళ్ళావేళ్ళా పడడం
ఆపై అల్లరి, ఎగనామం పెట్టడం కొందరికి మామూలు
అన్నట్లు మామూలుకి మంచి అందమైన పేరు లంచం
మరీ జాఢ్యం అంతరించేదెప్పుడో
మనిషి 'మామూలుగ' వుండేదెన్నడో?

వి.ఎస్.ఆర్.మౌళి

తెలుసు.

ఫైనల్ ఫరీక్షలయిపోయాయి. ఓరోజు, ''నా పేరు వెంకట్రావ్'' అంటూ ఒకతను సుధాకర్ ఇంటికి వచ్చి, తన కూతురు, సుధాకర్ కొడుకు, ప్రేమించుకున్నట్లు చెప్పాడు. సుధాకర్ ఆయనతో సాదరంగా మాట్లాడి సాగనంపాడు.

సుధతో అన్నాడు, ''ఏమిటో! ఈ రోజుల్లో పిల్లలంతా బాగా చదువుకుంటూనే, బాగా ప్రేమించేసుకుంటు న్నారు.

''మనవాడు దేన్నో ప్రేమిస్తే, మీకు చాలా ఆనందంగా వుందనుకుంటాను. మీరు కూడా చదువుకునే రోజుల్లో, ఏ అమ్మాయినో ప్రేమించేస్తే, నాకు ఏ గొడవా లేకపోను! మీరు కూడా ''సుధాప్రేమ మూర్తిగా'' పేరు సంపాదించు కునేవారు!''

''మరి, నువ్వీవిషయం, నేను చదువుకునేటప్పుడే చెప్పి వుండవలసింది! నీ మాట అప్పుడే ఆచరించే వాడిని'' అన్నాడు, తన భార్యని మంచి మూడ్‌స్‌లో పెడదామని.

''నాకైతే ఈ ప్రేమ పెళ్ళిళ్ళంటే చెడ్డ చిరాకు! అబ్బా యికి చెప్పండి. ఈ వెర్రివెర్రి వేషాలెయ్యొద్దని!'' పిల్లల ప్రేమ వ్యవహారం, పెద్దల పెళ్ళి చూపుల దాకా వచ్చింది! అందరూ వెళ్ళి పిల్లని చూశారు.

ఇంటికి వచ్చిన తర్వాత సుధ అంది ''ఏం చూసి ప్రేమించాడో, ఈ పిల్లని! ఓ రంగూ లేదు! రూపూ లేదు! పోనీ మన కులమా అంటే, అదీ కాదు!''

''అరవకు! పిల్లాడు వింటే బాధపడతాడు! అస్త మానం 'కులం! కులం!' అంటావేమిటి. మనది అంత గొప్ప కులమైతే, రాముడు క్షత్రియుల్లోనూ, కృష్ణుడు

## బంధాలు

అనుబంధాల తీగెను కదుపు
ఆప్యాయతలు
ఆనందబాష్పాలవుతాయి
హృదయసరోవరంలోంచి
ఆత్మీయతను కలుపుకొని
కనులకాంతి మండలంలో
స్వచ్ఛమైన ముత్యాలవుతాయి

## ఇండెక్స్

ఈ దేశం ముఖానికి
ఫ్రేక్షన్లు, రాజకీయం
రెండు కళ్ళు
ఉగ్రవాదం
నుదుట బొట్టు
మనిషి ప్రాణం
కోతి చేతిలోని
గాజుబొమ్మలా!

## కలలు

గాంధీ కలల్ని విని
నడిరేయి నవ్వింది!
అవి, స్వాతంత్ర్యం
రానప్పటివి కదా!

## సిగ్గు

కుర్రదాని
ఒంటి కొలతలు చూసి
గుడ్డకి సిగ్గేసింది
వెండితెరకదా
డబ్బుమీద కప్పిన
జిలుగు పొరయ్యింది

## అవసరం

భయం
వేసవి
అభయం
వెన్నెల
రెండూ అవసరమే
మనిషి బ్రతుక్కి

## రాజకీయం

రాజకీయ పొత్తులు
ఎన్నికల తోటలో
విరిసిన పూలగుత్తులు
ఆశల నిండా
దుర్గంధపు ఎత్తులు

ఎస్.ఆర్.పృథ్వి

యాదవుల్లోనూ ఎందుకు పుట్టారు. మన కులంలోనే పుట్టొచ్చుకదా! మనం చూడవలసినది, ఆ పిల్ల రంగు కాదు. ఆ పిల్ల నలుపైనా మంచి సంస్కారవంతురాల్లాగే వుంది! పైగా శాస్త్రీయ సంగీతం కూడా వచ్చు. అన్నిటినీ మించి పిల్లాడి ఇష్టాయిష్టాలకి, ప్రాముఖ్యత ఇవ్వాలి! మనం ఈ సంబంధం వద్దంటే, జీవితమంతా వాడికి ఇష్టంలేని పిల్లతో, కాపురం చెయ్యవలసిన దుస్థితి కలుగుతుంది, వాడికి! తలిదండ్రులుగా పిల్లల సుఖాలకి, మనం అడ్డుతగలకూడదు. నాకైతే, ఈ సంబంధం విషయంలో, ఏ అభ్యంతరం లేదు'' అన్నాడు సుధాకర్.

సుధ తనకొడుకుతో చెప్పి చూసింది. ముఖ్యంగా, ''మన కులం కాదు కదా!'' అంది.

''పైనున్న బ్రహ్మ ఓ బొమ్మని తయారుచేసి, భూమ్మీదకి విసిరేస్తాడు. ఆ బొమ్మ ఏ కులంలోనైనా పడొచ్చు. పిల్లలెవరికైనా తను ముచ్చటపడిన బొమ్మను పొందాలని వుండదా! పైగా నా చిన్నప్పుడు నాక్కావలసిన బొమ్మలు కొని ఇవ్వలేదని, నాన్నతో నువ్వనడం చాలాసార్లు విన్నాను. ఈసారైనా, నేను ఇష్టపడి, ఈ సజీవ శిల్ప సుందర్ని నన్ను పొందనీ, అమ్మా!''

ఇంకేం చెయ్యలేని సుధ, ''తెలుగు చాలా చక్కగా మాట్లాడుతున్నావురా!'' అంది నవ్వుతూ.

ఆ ప్రేమ జంట దంపతులయ్యారు.

❖ ❖ ❖

ఓ ఆదివారం ఉదయం, సుధాకర్ పేపర్ చదువుతూన్న సమయంలో, తన బావమరిది, అతని కొడుకుని తీసుకుని వచ్చాడు. ఆ పిల్లాడిచేత తన బావకి, చెల్లెలికి పాద నమస్కారం చేయించాడు.

''ఊరకరారు మహానుభావులు! ఏమిటి విశేషం!'' అన్నాడు సుధాకర్.

తన కొడుక్కి ఇంజనీరింగ్‌లో సీటు వచ్చిందనీ, సీటైతే వచ్చింది కాని, కొంత డొనేషన్ కట్టాలనీ, ఏం చెయ్యడమో, తెలీటం లేదనీ చెప్పాడు, బావమరిది.

''ఇంజనీరింగ్‌లో సీటు రావడమే పెద్ద అదృష్టం. సంతోషించాలి గాని, ఏం చెయ్యాలో తెలీటంలేదని దిగులుపడుతున్నావేమిటోయ్!'' అన్నాడు సుధాకర్.

''ఔన్రా అన్నయ్యా! కష్టపడి చదివిస్తే, తర్వాత పిల్లాడు సుఖపడతాడు, నువ్వు ఇంజనీరు గారి తండ్రి వనిపించుకుంటావ్!'' అంది సంతోషంతో, సుధ.

''ఏం లేదు! పిల్ల పెళ్ళొకటి వుంది కదా! అని ఆలోచిస్తున్నాను'' అన్నాడు.

''పిల్లపెళ్ళి, పిల్లాడి చదువూ ఒకదానితో, ఇంకోటి ముడిపెట్టకోయ్'' అంటూ లోపలికి వెళ్ళిన సుధాకర్ ఓ యాభైవేల చెక్కు అందచేశాడు, బావమరిదికి.

''మీ రుణం తీర్చుకోలేను బావగారూ!'' అని అమితానందంతో వెళ్ళాడు, బావమరిది.

❖ ❖ ❖

ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, సుధాకర్ బావమరిదిని, ''మీ బావగారేమైనా సహాయం చేస్తానన్నారా!'' అని అడిగింది, అతని భార్య.

''చేస్తాననడమేమిటే వెర్రిమొహమా! ఓ యాభైవేల చెక్కు ఇచ్చారు''

పరవశించిన అతని భార్య ''త్యాగరాజస్వామి నిజంగా మహానుభావుడండీ! 'తెలివితో, చెలిమితో, కరుణ కలిగి జగమెల్లను సుధాదృష్టిచే బ్రోచు వారెందరో మహానుభావులు' అన్నాడు'', అంది.

''నీకో రహస్యం చెపుతాను! ఎవరితోనూ అనకు! క్రిందటిసారి మా చెల్లెలు పురుడు పోసుకోవడానికి వెళ్ళినపుడు, ఓ బీదవానికి, తన కిడ్నీ దానం చేశాడట, మా బావగారు. ఈ విషయం మా అక్కకి కూడా తెలియదు, ఇప్పటివరకూ. ఆ హాస్పిటల్లో పనిచేసే నా మిత్రుడొకడు చెప్పాడీ విషయం. మా బావ కాళ్ళు కడిగి, కన్యా దానం చేసిన మా నాన్నగారు కూడా మహానుభావుడే.'' ■

## ''వండర్''వేర్

అందాల నటి
ఆహార్యం
అతిసింపులు
దిశమొలపాపాయికి
సిగ్గుబిళ్ళలా
అతిచిన్న అండర్‌వేర్!

## కవిత్వమేళా

కవిత్వమంటే
బొత్తిగా భయంలేకుండా పోతోంది
ధైర్యం పెరిగిందంటావా?
కాదు
బుర్రతినటానికి
మార్కెట్లోకి అనేకం వచ్చాయి!

జోరాశర్మ